

# జగనాసుర వధ

## ఎందుకు?

ఎన్నికలకు ముందు ఆయా రాజకీయ పార్టీలు ప్రజలకు ఇచ్చే హామీల ఆధారంగా ప్రజలు తీర్పునిస్తారు. అట్టి హామీలు కొత్త ప్రభుత్వ పాలనలో అమలవుతాయని.. వారి జీవితాల్లో మార్పు వస్తుందని ప్రజలు విశ్వసిస్తారు. ఈ నమ్మకమే ప్రజలు, ప్రభుత్వం మధ్య ఒక అంగీకారానికి ప్రాతిపదిక అవుతుంది. పాలనకు దిక్సూచి అవుతుంది. అయితే.. రాష్ట్రంలో గతఐదేళ్లుగా సాగుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలన ఈ నమ్మకానికి, అంగీకారానికి తూట్లు పొడిచింది. మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు, 45 ఏళ్లకే మహిళలకు నెలవారీ పింఛన్, ప్రతి ఇంట్లో ఇద్దరు పిల్లలకు అమ్మఒడి, నెలవారీ పింఛన్‌ను రూ.3,000కు పెంపు, సాగునీటి ప్రాజెక్టుల పూర్తివంటి ప్రధాన హామీలన్నీ గాలిలో కొట్టుకుపోయాయి. జగన్‌రెడ్డి ఇచ్చిన మొత్తం 730 హామీల్లో 620 ఎట్టి అమలుకు నోచుకోలేదు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రాధేయపడి గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలను జగన్‌రెడ్డి నయవంచనకు గురిచేశారు.

ప్రజాస్వామ్య పాలనలో నైతిక ధర్మానికి కట్టుబడని నాయకులను ఉపేక్షించలేము. జగనాసుర వధ అనివార్యం. అందుకు ముహూర్తం మే 13. ఆలోచించండి. చేయి చేయి కలిపి కదం తొక్కండి.

*ఇక మిగిలింది 15 రోజులే!*



సోమవారం 29 ఏప్రిల్ 2024

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## వైసీపీ.. ముస్లిం వ్యతిరేకి

నెల్లూరులో మైనారిటీలతో చంద్రబాబు

2

## సీమ ద్రోహి జగన్

కౌతాళం ప్రజాగళంలో చంద్రబాబు

5

నేడు డోన్, నందికొట్కూరులో

## చంద్రబాబు ప్రజాగళం సభలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సోమవారం నంద్యాల జిల్లా డోన్, నందికొట్కూరు నియోజకవర్గాల్లో జరిగే ప్రజాగళం బహిరంగసభల్లో పాల్గొంటారు. ఆదివారం రాత్రి కర్నూలు జిల్లా గూడూరులో బసచేసిన చంద్రబాబు సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పార్టీ నేతలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2.10కి గూడూరు నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి డోన్ చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రి 4.30 వరకు డోన్ పట్టణంలోని పాతబస్టాండ్ దగ్గర గాంధీ చౌక్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి నందికొట్కూరు చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 వరకు నందికొట్కూరు పటేల్ సెంటర్‌లో జరిగే సభలో పాల్గొని రాత్రికి సమీపంలోని అల్లూరులో బస చేస్తారు.

# రాష్ట్రాన్ని చంపేశాడు



- సర్వాంధ్ర విధ్వంసానికి పాల్పడిన జగన్
- బతికించాలన్న ఆశయంతో వస్తున్నా
- అందులో భాగమే పునర్నిర్మాణ పిలుపు
- కూటమి గెలుపుతోనే ఆ వెలుగులు సాధ్యం
- సీమను నిర్వీర్యం చేసిన దుర్మార్గుడు జగన్
- ముస్లిం సహా అన్ని వర్గాలకూ న్యాయం చేస్తా
- పేదరికం నిర్మూలనే నా లక్ష్యం, సంకల్పం
- కోడుమూరు ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన

3

88 కౌంట్‌డౌన్ కామెంట్రీ



తాను సచ్ఛీలుడినని చెప్పుకోవడానికి జగన్ విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు. జనంలో వైసీపీపట్ల ద్వేషభావం వ్యక్తమవుతుండటంతో -ఈ ఎన్నికల్లో చంద్రబాబుది అబద్ధాలు, మోసాల ఫ్యాక్టరీ అంటూ జగన్ విష ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నాడు.

రోజుకొక్కసారైనా
చంద్రబాబు నామజపం!
ఏదో ఒక తీరులోన
చేస్తున్నది అసురగణం!

అబద్ధాలు, మోసాలు
జగను జాతి నైజముగా!
ఆ పాపం బాబుపైన
నెడుతుండుట నేరమేగ!!

క్విడ్ ప్రో కో కంపెనీలు
ఫ్యాక్టరీలు నీ ఆస్తులు!
విపక్షాలకుచితంగా
అంటగట్టు నీ-కపటులు!

నిరుపేదల పక్షపాతి
మాస్కులోన తిరుగుతుండు
కరవాలం చేతబట్టి..
కుత్తుకలే కోస్తున్నడు?

-మహాదేవ

ఆంధ్రులు తలెత్తుకు తిరిగేలా

## అమరావతి నిర్మిస్తాం

- యుద్ధప్రాతిపదికన రాజధాని పనులు ప్రారంభిస్తాం
- జగన్ మీ బిడ్డనంటున్నాడు... భూములు కొట్టేస్తాడు జాగ్రత్త
- నీరుకొండలో యువనేత నారాలోకేష్



- వివరాలు 6 పేజీలో..



పింఛన్లపై ఫలించిన

## టీడీపీ పోరాటం

- మే, జూన్ నెలల్లో అవ్వాతాతలకు తప్పిన కష్టాలు
- ఆధార్‌తో అనుసంధానమైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు 1న నగదు జమ
- దివ్యాంగులు, కదలలేనివారు, ఖాతాలు లేనివారికి ఇళ్లవద్దనే పింఛన్ పంపిణీ
- 1 నుంచి 5 వరకూ పంపిణీ ప్రక్రియ
- ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశం

4

మాటల గారడీతో

## వైసీపీ మేనిఫెస్టో

- పాతహామీలే.. కొత్తదనం లేదు
- టీడీపీ నేత యనమల విమర్శ



- వివరాలు 8 పేజీలో..

30 నుంచి

## లోకేష్ సుడిగాలి పర్యటన

రాష్ట్రవ్యాప్తంగా యువతతో ముఖాముఖి సభలు

9

## జనసేనకే 'గాజుగ్లాసు'!

కామన్ సింబల్‌గా ప్రకటించిన ఈసీ

4

## సీఎస్, డీజీపీని మార్చేయాలి

- అధికారపార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారు
- రాష్ట్రవ్యాప్తంగా మద్యం డంప్‌లను గుర్తించి, స్వాధీనం చేసుకోవాలి
- కేంద్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రామ్మోహన్ మిశ్రాకు ఎన్డీఏ నేతల వినతి

11



# వైసీపీ.. ముస్లిం వ్యతిరేకి

- జగన్ పాలనలో మైనారిటీలకు తీరని అన్యాయం
- ప్రాణరక్షణ కరవైందీ జగన్ ఏలుబడిలోనే...
- కూటమితో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు
- హజ్ యాత్రీకులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తా
- కూటమి 'సూపర్ సిక్స్' ముందు జగన్ మేనిఫెస్టో ఫ్లాప్
- నెల్లూరులో మైనారిటీలతో సమావేశంలో చంద్రబాబు





నెల్లూరు (చైతన్యరథం): పధ్నాలుగేళ్ల నా పాలన చూశారు. ఐదేళ్ల జగన్ పాలనా చూశారు. ఎవరి పాలనలో ముస్లింలకు ఎక్కువ న్యాయం జరిగిందో మీరే చెప్పాలి. ప్రజారంజక పాలన ఎప్పటికీ గుర్తుంటుంది. స్వార్థంతో పాలన సాగిస్తే.. ఆ మోసం ఎంతకాలమో ఆగదు' అని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరులోని షాదీ మంజిల్‌లో ఆదివారం ముస్లింలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ముస్లిం సోదర సోదరీమణులందరికీ అస్సాలామాలేకుం...' అంటూ ప్రసంగాన్ని మొదలుపెట్టిన చంద్రబాబు -అనేక అంశాలను ప్రస్తావిస్తూ ముస్లింలలో ఆత్మస్థయిర్యాన్ని నింపే చైతన్యవంతమైన ప్రసంగం సాగించారు. 'ముస్లింలంటే గుర్తుకొచ్చేది నమ్మకం, ధైర్యం. కష్టాన్ని నమ్ముకొని జీవించే మనస్తత్వం. అన్ని రంగాల్లో ముస్లింల ప్రాధాన్యత ఉంది. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించాలని ముస్లింలు కోరుకుంటారు. ముస్లింలు లేకపోతే అభివృద్ధి లేదు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ముస్లింలకు జగన్ ఏం చేశాడని?

2014 విభజన అనంతరం 16వేల కోట్ల లోటు బడ్జెట్‌వున్నా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా నడిపించానని గుర్తు చేసుకున్నారు. ప్రపంచపటంలో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందంటే అది టీడీపీ చలువేనని, అక్కడి ముస్లిం బావున్నారంటే అది టీడీపీ కృషేనన్నారు. టీడీపీ ఎన్డీయేలోవున్న ఏ సందర్భం లోనూ ముస్లింలకి అన్యాయం జరగలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ తెస్తే, పీఎం వాజ్‌పాయ్ సహకారంతో హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది తానేనని గుర్తు చేశారు. మైనారిటీల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు హైదరాబాద్‌లో, విభజన తరవాత కడప, విజయవాడ లోను హజ్‌హౌస్‌లు కట్టించామని గుర్తు చేశారు. ప్రస్తుతం సమావేశం జరుగుతున్న షాదీ మందిర్‌నీ రూ.8కోట్లతో మూడంతస్థుల భవనంగా నిర్మించుకున్నామని చెప్పారు. ఐదేళ్ల పాలనలో ముస్లింలకు జగన్‌రెడ్డి ఏంచేశాడని ప్రశ్నించారు. దుల్హన్ పథకం అమలు, ఉర్దూని రెండోభాషగా ఏర్పాటు, రంజాన్ తోఫా, విదేశీ విద్యలాంటి అభివృద్ధి పథకాలు టీడీపీ ప్రవేశపెట్టినవేనని చంద్రబాబు అన్నారు. విదేశీ విద్య విధానంతో 527 మంది విద్యార్థులకు రూ.15లక్షల ఆర్థికసాయం, ఏటా 10వేలమందికి రూ.3 లక్షల రుణం, దర్గాలు, మసీదులు, ఈద్గాల మరమ్మత్తులకు నిధులు, ఇమాం, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇచ్చింది టీడీపీయేనన్నారు. నెల్లూరులో రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా చేశామని, అబ్దుల్‌కలాం ఆజాద్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశామని, మహిళలకు గోషా హాస్పిటల్ నిర్మించామన్నారు. ఇస్లామిక్ బ్యాంక్ పెడతానన్న జగన్ -కనీసం ఆ ఒక్కటైనా చేశాడా? అని నిలదీశారు. రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ -తానొక్కడే బావుండాలని కోరుకునే సైకో అని బాబు వ్యాఖ్యానించారు.

## ముస్లింలపై దమనకాండ దారుణం

జగన్ ఏలుబడిలో ముస్లిం బిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని, 50మందికిపైగా దాడులు జరిగింది ఐదేళ్లలోనేనని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాలలో అబ్దుల్ సలాంని దొంగగా చిత్రీకరించి-కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితి తెచ్చారు. పలమనేరులో మిస్బా అనే విద్యార్థిని వేధింపులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. నర్సరావుపేటలో వక్ఫ్ బోర్డును వైసీపీ నాయకులు అక్రమిస్తే అడ్డుకున్నందుకు చంపేశారు. మాచర్లలో 100 మంది ముస్లిం కుటుంబాలను బహిష్కరించారు. నందికొట్కూరులో మహిళ నమాజ్‌కి వెళ్లి వస్తుంటే బుర్కా తీసి అవమానించడంతోపాటు ఆమె కుటుంబ సభ్యులను హీనంగా కొట్టిన పార్టీ వైసీపీ. గతంలో టీడీపీ హయాంలో ఎప్పుడైనా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయా? అని ముస్లిం వర్గాలు ఆలోచించాలన్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు పార్లమెంట్‌లో కేంద్రానికి సపోర్ట్ చేశారు. ఏ2 విజయసాయిరెడ్డి బిల్లుకు మద్ధతుగా సంతకం కూడా పెట్టారు. ఇప్పుడు ముస్లింలకు టీడీపీ అన్యాయం చేస్తుందంటూ నాటకాలాడుతున్నారు. మత్యపెట్టి మోసాలు చేసి ముస్లింలను అమాయకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నాడు జగన్ అని చంద్రబాబు దుయ్యబట్టారు.





## జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్

తాజాగా జగన్ ప్రకటించిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి 'సూపర్ సిక్స్'పథకాలు ప్రకటించి రాష్ట్ర సంక్షేమం దిశగా దూసుకుపోతోందన్నారు. కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తామని, తల్లికి వందనం కింద ఒక్కో విద్యార్థికి రూ.15వేలు చొప్పున ఎంతమందంటే అందరికీ ఇస్తామన్నారు. సుపరిపాలనతో పెరిగిన నిత్యావసర ధరలను తగ్గిసామని, ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. నేను సంపద సృష్టించి ఆదాయం పెంచితే, జగన్ ఉత్తుత్తి బటన్‌లు నొక్కుతున్నాడని విమర్శించారు. ఐదేళ్లుగా ఆదాయం పోయింది. పోలవరం, అమరావతిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రజల కోసం కలిసింది. కేంద్రం నుంచి నిధులు, పనులు కావాలంటే మూడు పార్టీలు కలిసి ఉండాలి. ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యత నాది. పేదవాళ్ల కోసం సంపాదించి పెంచిన ఆదాయాన్ని పంచుతాను. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల చేతుల్లో చిప్ప పెడతాడని విమర్శించారు.

## హజ్ యాత్రీకులకు రూ.లక్ష

హజ్ యాత్రీకులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ముస్లింల మనోభావాలను గౌరవించే టీడీపీ, జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. ముస్లింల కోసం గురుకుల పాఠశాల 90 శాతం పూర్తి చేశామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.





చైతన్యరథం

# రాష్ట్రాన్ని చంపేశాడు

- నవ్యాంధ్ర విధ్వంసానికి పాల్పడిన జగన్
- బతికించాలన్న ఆశయంతో వస్తున్నా
- అందులో భాగమే పునర్నిర్మాణ పిలుపు
- కూటమి గెలుపుతోనే ఆ వెలుగులు సాధ్యం
- సీమను నిర్వీర్యం చేసిన దుర్మార్గుడు జగన్
- ముస్లిం సహా అన్ని వర్గాలకూ న్యాయం చేస్తా
- పేదరికం నిర్మూలనే నా లక్ష్యం, సంకల్పం
- కోడుమూరు ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన





కోడుమూరు (చైతన్యరథం): రాష్ట్రాన్ని చంపేసే ఆలోచనతో జగన్‌రెడ్డి ఉన్నాడు. రాష్ట్రాన్ని బతికించాలన్న ఆశయంతో నేనున్నాను. వచ్చే ఎన్నికలలో ప్రజలు విజ్ఞతతో ఓటేయండి అని తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి, సహజవనరులు దోచేసిన జగన్‌రెడ్డి బాగుపడ్డాడు. ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలెవరైనా బాగుపడ్డారా? ఏ కులానికైనా, మతానికైనా, వర్గానికైనా న్యాయం జరిగిందా? ఐదేళ్ల పాలన 30 యేళ్లు వెనక్కి తీసుకెళ్లింది. డ్రైవింగ్ తెలిసిన వాళ్లు డ్రైవర్‌గా ఉంటే ప్రజల జీవితాలు సేఫ్‌గా ఉంటాయి. డ్రైవింగ్ రానివాళ్లు అహంకారంతో రివర్స్ డ్రైవింగ్ చేస్తే యాక్సిడెంట్లు అవుతాయి. ఎవరు అనుభవజ్ఞులో, ఎవరు అసమర్థులో అర్థం చేసుకుని ఆలోచించి ఓటు వేయాలని చంద్రబాబు సూచించారు. జగన్ పాలనలో సర్వ నాశనమైన రాష్ట్రాన్ని తక్షణం పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. కర్నూలు జిల్లా కోడుమూరులో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అశేష జనాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

## విభజన తర్వాతా అభివృద్ధివైపు నడిపించా

మాటలు చెబితేనో, బటన్లు నొక్కితోనే రాష్ట్రానికి ఆదాయం పెరగదని, నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. విభజన తరువాత లోటు బడ్జెట్‌తోవున్న రాష్ట్రాన్ని అహర్నిశలూ పనిచేసి సరైన ప్రణాళికలతో అభివృద్ధి సాధించగలిగానని చంద్రబాబు చెప్పారు. జీతాలుకూడా ఇవ్వలేని పరిస్థితి నుంచి అమరావతి, రోడ్లు, పోలవరం, పరిశ్రమలు తీసుకొచ్చానంటే ఎంత కృషి చేసి ఉండాలో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణతో పోల్చుకుంటే తలసరి ఆదాయ వ్యత్యాసం 35శాతం ఉంటే 27 శాతానికి తగ్గించగలిగానని, జగన్ పాలనలో మళ్లీ అది 41 శాతానికి చేరిందని చంద్రబాబు దుయ్యబట్టారు. పది రూపాయలు పెట్టి వంద రూపాయల భారంమోపి సహజ వనరుల దోపిడీ, మద్యం వ్యాపారంతో వెయ్యి కొట్టేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. చేతగాని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రం మరింత దివాలా దిశగా పోతోందని, కూటమి అధికారంలోకి వస్తే నవ్యాంధ్రను తాను వెలుగుల వైపు నడిపిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## రాయలసీమను నిర్వీర్యం చేశారు

రాయలసీమను నమ్మించి, గద్దెనెక్కిన తరువాత మోసం చేసిన సీమ ద్రోహి జగన్ అని చంద్రబాబు నిప్పులు చెరిగారు. రాయలసీమలో ఒక్క ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క తాగునీటి కుళాయి కూడా ఇవ్వలేదు. ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేదు. ఈ ముఖ్యమంత్రికి నీటి విలువ తెలియదు, రైతుల కష్టాలు తెలియదు. తాగునీరు ఇవ్వాలనే బుద్ధి కూడా లేదు. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి. మళ్లీ ఇలాంటి దుర్మార్గుడు వస్తే రాయలసీమ ఎడారిగా మారుతుంది. ఇప్పటికే వలసలు వెళుతున్నారు. తర్వాత ఊరంతా ఖాళీ అయ్యే పరిస్థితి వస్తుంది. టీడీపీ హయాంలో సీమ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కింద 90 శాతం ఇచ్చాను. ఆ స్కీమును ఇప్పుడు రద్దు చేశాడని చంద్రబాబు దుమ్మెత్తిపోశారు.

## దళితుల్ని మోసం చేసిన వ్యక్తి జగన్

నా ఎస్సీలు అంటూనే దళితులను జగన్ మోసం చేశాడు. రూ.25 వేల కోట్ల సబ్ ప్లాన్‌ను రద్దు చేశాడు. 27 పథకాలు నేను ఇస్తే వాటన్నింటినీ నిలిపివేశాడు. ఎస్సీలపై అట్రాసిటీలు పెట్టిస్తాడు. దళితులను ఊచకోత కోసిన దుర్మార్గుడు జగన్ అని దునుమాడారు. టీడీపీ హయాంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఇన్నోవా, అంబేద్కర్ విద్య అన్నీ దళితులకు దూరం చేశాడు. ఇప్పుడు దళితుల్లో కూడా తిరుగుబాటు వచ్చింది. దళితుల్లో కూడా ఎబిసిడి అనే కేటగిరీలు పెట్టాను. 1996-97లోనే వర్గీకరణ తీసుకొచ్చాను. మాదిగలకు కూడా న్యాయం జరిగింది. మళ్లీ మన ప్రభుత్వంలో ఎబిసిడి కేటగిరీలు పెట్టి మాదిగలకు న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేసిన టీడీపీ

సామాజిక న్యాయానికి కట్టుబడిన పార్టీ తెలుగు దేశం. ఇక్కడ నిలబెట్టిన వ్యక్తి దస్తగిరి మాదిగ కకులానికి చెందిన వ్యక్తి. కొన్ని ప్రాంతాల్లో మాలలకు కూడా సీట్లు కేటాయించాం. కర్నూలు పార్లమెంట్‌లో కురబ సంఘానికి సంబంధించిన పంచలింగాల నాగరాజును నిలబెట్టాను. మంత్రాలయంలో బోయ, ఆదోని డెంటల్ పార్థసారధికి ఇచ్చాం. ఆలూరులో లింగాయత్‌కి ఇచ్చి, కోడుమూరు ఎస్సీ, ప్రత్తిపాడు ఈడీగా కులంలో వెనుకబడిన వర్గానికి ఇచ్చాం. కర్నూలు వైశ్యాకి ఇచ్చాం. నంద్యాలలో ముస్లింకి ఇలా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం. కానీ, సైకో జగన్ మాత్రం ముగ్గురిని ఒకే కులం వారిని నిలబెట్టారు. మీరు కర్నూలును గెలిపించుకుంటే మనకు ఇంకా తిరుగులేదు అని చంద్రబాబు వివరించారు.

## ముస్లింల అభివృద్ధి టీడీపీతోనే

గతంలో కూడా నేను ఎన్డీయేలోనే ఉన్నాను. ముస్లింలకు ఏమైనా అన్యాయం చేశానా? ముస్లింల కోసం హైదరాబాద్‌లో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశా. ఉర్దూ రెండో భాషకింద 13 జిల్లాల్లో అభివృద్ధి చేశా. విభజన తర్వాత దుకాన్ ఔర్ మకాన్ ఇచ్చాం. దుల్హన్ ద్వారా 36వేల మంది ఆడబిడ్డలకు పెళ్లి చేశాం. 136కోట్లు ఖర్చు పెట్టి ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేశాం. రంజాన్ తోఫా ఇచ్చాం. ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం, వక్ఫ్ భూములు కాపాడాం. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కాపాడే బాధ్యత మాది. 4 శాతం రిజర్వేషన్ అంశాన్ని సుప్రీంకోర్టులో మంచి లాయర్లు పెట్టి కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్

వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయ్యిందని, కూటమి తరఫున ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు దూసుకుపోతున్నాయని చంద్రబాబు వివరించారు. సంక్షేమానికి రూ.2.75 లక్షలు ఖర్చు చేశానని అబద్ధాలు చెప్తున్న జగన్‌రెడ్డి.. రాష్ట్రానికి మిగిల్చిన 13లక్షల కోట్ల అప్పుగురించీ మాట్లాడాలన్నారు. ఆ సొమ్ము ఏమైందో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజ జీవితాల మీద ఏమాత్రం శ్రద్ధలేని జగన్, నాసిరకం మద్యంతో ఆరోగ్యాలు దెబ్బతీశాడన్నారు. ధరలు, ఛార్జీలు, పన్నులు పెంచి రాష్ట్ర ప్రజల నడ్డి విరిచాడని దుమ్మెత్తి పోశారు. సీబీఎన్ అంటే ఒక బ్రాండ్ అంటూనే -కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వెలుగుల దిశగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కర్నూలులో అతిపెద్ద సోలార్ ప్లాంట్ పెట్టింది టీడీపీయేనని అంటూ, స్థానికంగా విద్యుదుత్పాదనకు అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

ఆడబిడ్డలకు మహాశక్తి కింద నాలుగు కార్యక్రమాలు అమలు చేస్తాం. డ్వాక్రా సంఘాలు, కాలేజీల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లను టిడిపి తెచ్చింది. ఆడబిడ్డ నిధి కింద ఒక్కో ఆడబిడ్డకు రూ.1,500 ఇస్తాం. తల్లికి వందనం కింద పిల్లల చదువులు నిమిత్తం ఒక్కో పిల్లవాడికి రూ.15,000 ఇస్తాం. ఎంత మంది ఉంటే అందరికి ఇస్తాం. దీపం పథకాన్ని తెచ్చాం.3 సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్ర ప్రగతితో పాటు ఆడబిడ్డల భవిష్యత్ కూడా కాపాడతాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. పేదరికం లేని సమాజం చూడాలనేదే నాధ్యేయం. సంపద సృష్టించి ఆదాయం పెంచి దానిని ప్రజలకు పంచుతాను. ఆడబిడ్డలను లక్షాధికారులుగా చేసే బాధ్యత నాదని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## కుల గణనతో పాటు స్కిల్ గణన జరగాలి

పేదరికం లేని రాష్ట్రం చూడాలనేది నా ఆకాంక్ష. భవిష్యత్‌లో స్కిల్ గణన చేయాలి. నైపుణ్య కేంద్రాలు పెట్టి నైపుణ్యం నేర్పించి మీ ఇంట్లోంచే పని చేసే విధంగా అవకాశాలివ్వాలి. సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాను. డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాను. ప్రతి ఒక్క అన్నదాతకు రూ.20వేలు అందిస్తాం. ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టిస్తాను. మేం వస్తే అన్ని పథకాలు రద్దు అవుతాయని జగన్ అంటున్నారు. కాని ఏ ఒక్క పథకం రద్దు అవ్వదు. మెరుగైన సంక్షేమం అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## దోచుకున్న వైసీపీ నేతల నుంచి కక్కించే బాధ్యత

సి.బెళగల్, కోడుమూరు మండలలో ఎర్రమట్టి, భూకుంభకోణాలతో చిన్న చిన్న సైకోలు దోచేసుకుంటున్నారు. ప్రజల ఆస్తులను దిగమించిన వారిని వదిలిపెట్టను. బి.తాండ్రపాడులో చెరువును మింగి కబ్జా చేసుకున్నారు. ఇంజినీరింగ్ కాలేజీలు, రియల్ ఎస్టేట్ ఆస్తులున్న వైసీపీ అభ్యర్థి పేదవాళ్ల ప్రతినిధా? అని ప్రశ్నించారు. గుండ్రేవులకు రూ.2,890 కోట్లు మంజూరు చేస్తే ఒక్క అడుగు ముందుకు పడలేదు. 35 గ్రామాలకు రవాణా సౌకర్యం కోసం గోరంట్ల-కొత్తపల్లి మధ్య హంద్రీ నీవాపై వంతెన నిర్మాణం ఏర్పాటు చేస్తాం. గురురాఘవేంద్ర ప్రాజెక్టులో భాగంగా కృష్ణదొడ్డి, సంగాల కంబద్ హోమ్, చింతమానుపల్లి, రేమటి ఎత్తిపోతల పథకాలకు ప్రజలు చందాలు వేసుకొని బాగు చేసుకున్నారు. జగన్ ప్రాజెక్టుల మరమ్మత్తులకు కనీసం నిధులు కూడా కేటాయించని పరిస్థితి. కర్నూలు-సుంకేశల రోడ్డు ఆధునీకరణ రూ.25 కోట్లు ఇస్తే జగన్ రద్దుచేశారు. కొడుమూరులో తాగు నీటి సమస్య కోసం రూ.75 కోట్లు ఇస్తే రద్దు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే సమస్య లన్నీ పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి అభ్యర్థులను గెలిపించి సైకోని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.









బాపట్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చీరాల గోవర్థన్‌రెడ్డి వైసీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీలో చేరారు. నెల్లూరులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో ఆదివారం గోవర్థన్ రెడ్డి పసుపు కండువా కప్పుకున్నారు. గోవర్థన్ రెడ్డికి చంద్రబాబు నాయుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## జనసేనకే 'గాజుగ్లాసు'!

### కామన్ సింబల్‌గా ప్రకటించిన ఈసీ



అమరావతి: ఎన్డీఏ కూటమికి పెద్ద ఊరట లభించింది. జనసేన పార్టీకి కామన్ సింబల్‌గా గాజు గ్లాసు కేటాయిస్తూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు గాజుగ్లాసు ఫ్రీ సింబల్స్ జాబితాలో ఉంది. కూటమి పార్టీల మధ్య పొత్తులో భాగంగా 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లో జనసేన పోటీ చేస్తోంది. ఈ నియోజకవర్గాల్లో జనసేన అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయిస్తారు. గాజు గ్లాసు ఫ్రీ సింబల్స్ జాబితాలో ఉంటే జనసేన పోటీలో లేని నియోజకవర్గాల్లో ఆ గుర్తును ఇతర స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే అవకాశం ఉండేది. ఆ విధంగా చేసి ఆయా నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థుల ఓట్లకు గండి కొట్టేందుకు అధికార వైసీపీ కుట్రలు పన్నింది. గాజుగ్లాసు గుర్తు ఓటింగ్ మిషన్ మీద కనిపిస్తే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభిమానులు కొందరైనా అది మన గుర్తే కదా అనుకుని ఓటేస్తారని, ఆ విధంగా కూటమి అభ్యర్థులకు వచ్చే ఓట్లను మళ్లించవచ్చునేది వైసీపీ నేతల ఎత్తుగడ. ఈ విషయమై ఎన్డీఏ నేతలు పలుమార్లు ఎన్నికల సంఘం అధికారులను కలిసి, జనసేన పోటీలో లేని చోట గాజుగ్లాసు గుర్తు ఎవరికీ కేటాయించవద్దంటూ వినతి పత్రాలు సమర్పించారు. ఈ ప్రయత్నాలు ఫలించాయి. జనసేనకు కామన్ సింబల్‌గా గాజుగ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆ మేరకు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేశారు.

## జగన్ పర్యటనతో జనానికి ఇక్కట్లు

నెల్లూరు: ఎన్నికలకోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ సీఎం జగన్ పర్యటనలతో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు. ఆదివారం నెల్లూరు జిల్లా కందుకూరులో జగన్ పర్యటనతో ప్రజలకు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. ఎక్కడిక్కడ రోడ్లకు అడ్డంగా బారికేడ్లు పెట్టడంతో జనంబయటలకు రావడానికి వీలులేకుండా పోయింది. పట్టణం లోని పామూరు రోడ్డుటర్నింగ్ వద్ద బస్సులను నిలిపేయటంతో ప్రయాణికులు చాలా దూరం నడిచి రావాల్సి వచ్చింది. కందుకూరు ఏరియా ఆస్పత్రి మార్గాన్ని మూసేయటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# పింఛన్లపై ఫలించిన టీడీపీ పోరాటం

- మే, జూన్ నెలల్లో అవ్వాతాతలకు తప్పిన కష్టాలు
- ఆధార్‌తో అనుసంధానమైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు 1న నగదు జమ
- దివ్యాంగులు, కదలలేనివారు, ఖాతాలు లేనివారికి ఇళ్లవద్దనే పింఛన్ పంపిణీ
- 1 నుంచి 5 వరకూ పంపిణీ ప్రక్రియ
- ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశం

అమరావతి(చైతన్యరథం): పింఛన్లపై టీడీపీ పోరాటం ఫలించింది. వృద్ధులు, అభాగ్యులకు మండుటెండల్లో పింఛన్ల కోసం సచివాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందులు తప్పాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ విధివిధానాల్లో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది. ఈసీ ఆదేశాల మేరకు పింఛను కోసం లబ్ధిదారులు సచివాలయాలకు రాకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. మే ఒకటో తేదీన బ్యాంకు ఖాతాల్లో పింఛను డబ్బు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఆదివారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టం చేశారు.

### అధికారుల కుట్ర

ప్రభుత్వ పథకాల్ని వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తే ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగవన్న ఉద్దేశంతో పింఛన్ల పంపిణీ బాధ్యతల నుండి వారిని దూరంగా పెట్టాలని ఈసీ చెప్పింది. ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేయించాలని పేర్కొంది. ఈసీ ఆదేశాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పటికీ, సరిపడా సిబ్బంది లేరనే సాకుతో ఏకంగా ఇళ్ల వద్ద పింఛన్లు ఇచ్చే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డి నిలిపివేశారు. సెర్ప్ సీఈఓ మురళీధర్‌రెడ్డి, సీఎంఓ కార్యాలయ ముఖ్యకార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి కూడా ఈ కుట్రలో భాగస్వాములే. ఇదంతా మండుటెండల్లో వృద్ధుల్ని, దివ్యాంగులను, అభాగ్యులను సచివాలయాల వద్దకు రప్పించి, దానికి కారణం టీడీపీనే అనే భావన ప్రజల్లో కల్పించి, తద్వారా అధికార పార్టీకి మేలు చేయాలన్న కుట్రలో భాగమే. ఎన్నికల్లో వైసీపీకి ఎంత వీలైతే అంత మేలు చేయాలన్న ఆలోచనా ధోరణిలో భాగమే. ఇందుకోసం వృద్ధుల్ని, అభాగ్యుల్ని అష్ట కష్టాలు పాలు చేసేందుకు, వారి ప్రాణాల్ని పణంగా పెట్టేందుకూ వెనుకాడ లేదు. ఎండలు మండిపోతున్నా గ్రామ, వార్డు సచివాలయాల వద్దకే వచ్చి పింఛన్ తీసుకోవాలంటూ సీఎస్ తీసుకున్న నిర్ణయం వల్ల ఏప్రిల్ మొదటి వారంలో 32 మంది వృద్ధులు ఎండలకు తాళలేక అన్యాయంగా చనిపోయారు. వాలంటీర్ల వ్యవస్థను టీడీపీ అడ్డుకోవటం వల్లనే అవ్వాతాతలకు ఇన్ని కష్టాలు వచ్చాయం టూ ముఖ్యమంత్రి జగన్ సహా, అధికార వైసీపీ నేతలు గగ్గోలు పెట్టారు. అధికార పార్టీ నేతలు వృద్ధుల్ని మండుటెండల్లో మంచాలపై ఊరేగిస్తూ నానా హంగామా సృష్టించారు.

### పట్టువిడవని టీడీపీ

వృద్ధుల మరణాలతో చలించిన టీడీపీ.. మే నెలలో ఎండలు మరింత ముదురుతాయని, పింఛన్లు ఇళ్లవద్దనే ఇవ్వాలంటూ ఈసీపై సాధ్యమయినంతగా ఒత్తిడి తెచ్చింది. పార్టీ అధినేత చంద్రబాబు.. కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖలు రాశారు. పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించారు. రాష్ట్రంలో కూడా జనసేన, బీజేపీ నేతలతో కలిసి టీడీపీ నేతలు పలుమార్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వద్దకు వెళ్లి వృద్ధులకు ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలని కోరారు. చంద్రబాబు లేఖపై తగు చర్యలు తీసుకోవాలని సీఈఓ సూచించినప్పటికీ సాధ్యం కాదని సీఎస్ తేల్చిచెప్పారు. ప్రభుత్వ సిబ్బంది వేరే విధుల్లో తీరిక లేకుండా ఉన్నారని బాధ్యతా రాహిత్యంగా సమాధానమిచ్చారు. చివరికి శనివారం సీఎస్‌కు వినతి పత్రం ఇచ్చి, ఆయన వైఖరి సానుకూలంగా లేకపోవటంతో సచివాలయంలో సీఎస్ ఛాంబర్ వద్ద ధర్నా కూడా నిర్వహించారు. అదేరోజు సాయంత్రం గవర్నర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేసేందుకు అవసరమైన పూర్తి స్థాయి యంత్రాంగం ఉన్నప్పటికీ... కేవలం అధికారుల నిష్క్రియాపరత్వం, అమానవీయ ధోరణితో అడ్డుకుంటున్నారనే విషయాన్ని ఎన్నికలసంఘం దృష్టికి తీసుకెళ్లటంలో టీడీపీనేతలు విజయంసాధించారు.

### ఈసీ ఆదేశాల మేరకు

పింఛన్ల పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎలక్ట్రానిక్ విధానంలో నగదు బదిలీ లేదా శాశ్వత ఉద్యోగుల ద్వారా పంపిణీకి ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పింది. లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు గతంలో జారీ చేసిన ఆదేశాల స్ఫూర్తిని తీసుకోవాలని సూచించింది. కోడ్ అమల్లో ఉన్న దృష్ట్యా లబ్దిదారులు అసౌకర్యానికి గురికాకుండా చూడాలని సూచించింది. ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో.. మే నెల పింఛను లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అవ్వాతాతలు సచివాలయాల వద్దకు రాకుండానే పింఛన్లు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈసీ ఆదేశాల దృష్ట్యా మే, జూన్ మాసాల పింఛన్లను ఆధార్‌కు అనుసంధానమైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని శశిభూషణ్ కుమార్ చెప్పారు. మొత్తం 65,49,864 మంది పెన్షన్ లబ్ధిదారుల్లో 74 శాతం మందికి ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ వ్యవస్థ ద్వారా నగదు జమ చేస్తాం. 48,02,503 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ మ్యాపింగ్ అయి ఉంది. మే 1న ఈ లబ్ధిదారులందరికీ బ్యాంకు ఖాతాల్లో పింఛన్ జమ చేస్తాం. మొబైల్ నెంబర్ లింక్ అయిన లబ్ధిదారుల ఫోన్లకు బ్యాంకుల ద్వారా నగదు జమ అయినట్టు సంక్షిప్త సందేశం వస్తుంది. దివ్యాంగులు, అనారోగ్యంతో మంచానపడిన వారు, వీల్ చైర్‌లకు పరిమితం అయిన వారు, మాజీ సైనికుల వితంతువులతో పాటు బ్యాంకు ఖాతా లేని వారికి ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేస్తాం. మే 1 తేదీ నుంచి 5వ తేదీ వరకూ పింఛన్ల పంపిణీ కొనసాగుతుంది. ఈ మేరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్లు, బ్యాంకర్లను ఆదేశించామని శశిభూషణ్ కుమార్ తెలిపారు.

# జగన్ ప్రభుత్వాన్ని చెత్తబుట్టలో పడేయాలి

## - జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపు

కాకినాడ: అరటిపండు తొక్కలాగా.. జగన్ ప్రభుత్వాన్ని చెత్తబుట్టలో పడేయాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరంలో పవన్ కళ్యాణ్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సభలో సీఎం జగన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వంపై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్ధి కోసం జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. భవన నిర్మాణ కార్మికుల నిధులు మాయం చేసినందుకు ఆయనకు ఓటు వేయాలా అని నిలదీశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. దళితుల కోసం గత టీడీపీ ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టిందని.. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను ఎత్తేసి నిధులు మళ్లించారని విరుచుకుపడ్డారు. రైతులకు సాగు, తాగునీరు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టారని ఫైర్ అయ్యారు. డీఎస్సీ ఇవ్వకుండా నిరుద్యోగులను జగన్ మోసం చేశారని దుయ్యబట్టారు. టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ప్రతి వర్గానికి మేలు చేస్తామని పవన్‌కళ్యాణ్ హామీ ఇచ్చారు.

### కులాల మధ్య చిచ్చుకే కోనసీమలో అల్లర్లు

కులాల మధ్య చిచ్చు పెట్టేందుకే వైసీపీ నేతలు కోనసీమలో అల్లర్లు సృష్టించారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. కాకినాడజిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడిలో ఆదివారంజరిగిన'వారాహి విజయ భేరి" భారీ బహిరంగ సభలో పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం,సీఎం జగన్‌రెడ్డిపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. కిర్లంపూడి సభ ఆంధ్రప్రదేశ్ దశదిశను మార్చే సభ అవుతుందని తెలిపారు. ఏ నాయకుడైనా సరే అన్ని కులాలను కలుపుకుని పోవాలని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో యువతకు ఉపాధి ఉండదన్నారు. కానీ వైసీపీ నేతలు చేసే కబ్జాలకు, దోపిడీలకు అనుమతులు ఉంటాయన్నారు. సినిమాల్లో మార్పుకు మూడు గంటల సమయం పడుతుంది.. కానీ నిజ జీవితంలో మార్పు కావాలంటే దశాబ్దకాలంగా ప్రయత్నించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. చిన్న పిల్లలకు ఇచ్చే చిక్కీల్లో కూడా 65కోట్ల రూపాయలు జగన్ దోచేశారని విరుచుకుపడ్డారు. జగన్ సారా వ్యాపారి, రక్త వ్యాపారి అని ఆరోపించారు. వైసీపీకి ఈ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలో ఎస్సీ సామాజిక వర్గం.. ఆ వర్గం వైసీపీ నేతలను నిలదీయా లన్నారు. కాపులకు రిజర్వేషన్లకు ఒప్పుకొని వ్యక్తితో వైసీపీ కాపు ఎమ్మెల్యేలు కొనసాగుతున్నారని చెప్పు కొచ్చారు. వైసీపీ అధికారంలోకి వస్తే దున్నని భూమిని, ఇళ్లను సైతం జగన్ సొంతం చేసుకుంటారని ఆరోపించారు. తాను పోటీ చేస్తున్న పిఠాపురంలో మద్యం ఏరులై పారుతోందని మండిపడ్డారు. పోలీసులకు సరెండర్ లీవ్స్ కింద 750 కోట్ల రూపాయలు ఎందుకు ఇవ్వ లేదని ప్రశ్నించారు. కాపు రిజర్వేషన్ల ఉద్యమం వైసీపీ కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు. రిజర్వేషన్లు రావని తెలిసిన వైసీపీ నేతలు కావాలనే ఎగదోసి రైలును తగలబెట్టించారని పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.





# సీమ ద్రోహి జగన్



- వైసీపీని తరిమేస్తేనే రాయలసీమ అభివృద్ధి
- మంత్రాలయంలో వలసలకు అడ్డుకట్ట వేస్తాం
- సూపర్ సిక్స్ ముందు జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్
- పెండింగ్ ప్రాజెక్టుల బాధ్యత తీసుకుంటా..
- తొలి సంతకం డిఎస్సీపైనే...
- సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి సాధిద్దాం
- కౌతాళం ప్రజాగళంలో చంద్రబాబు పిలుపు

మంత్రాలయం (చైతన్యరథం): జగన్ ప్యాలెస్ కొల్లగొడితే రాష్ట్రంలోని పేదల పొట్ట నిండుతుందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు అన్నారు. పదిచ్చి వంద భారమేసి వెయ్యి కొట్టేసిన దుర్మార్గుడు జగన్ అని, సంపద మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌లో మురుగుతోందని ధ్వజమెత్తారు. రాయలసీమలో అధిక స్థానాలు కల్పించినా, ఈ ప్రాంతానికి ఏమీ చేయని ద్రోహి జగన్ అన్నారు. మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని కౌతాళంలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు -జగన్ ప్రభుత్వ వైఫల్యాలపై విరుచుకుపడ్డారు. సభకు పోటెత్తిన జన కెరటాన్ని ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ -రాఘవేంద్రస్వామి, ఖాదర్ లింగ్‌స్వామి, ఉరుకొండ ఈరన్నస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి, మంత్రాలయానికి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. కర్నూలు జిల్లాలో సామాజిక సమీకరణలు పాటించామని చెబుతూ -పార్లమెంట్‌కు కురవ అభ్యర్థి నాగరాజుకు, మంత్రాలయం అసెంబ్లీకి బోయ వర్గానికి చెందిన రాఘవేంద్రరెడ్డిని ప్రోత్సహించామని వెల్లడించారు. ఆదోనిలో డెంటల్ పార్థసారథికి ఇచ్చామని చెబుతూ, ఆలూరులో లింగాయత, కుడమూరులో ఎస్సీ మాదిగ, పత్తిపాడులో ఈడిగ, కర్నూలులో వైశ్య, నంద్యాలలో ముస్లిం వర్గాలకు టికెట్లు కేటాయించామన్నారు.

## కూటమితోనే మంత్రాలయం అభివృద్ధి సాధ్యం

ఒక సాధారణ ఎంపీటీసీ అభ్యర్థి నాగరాజును ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టామని, పేదలకు సీట్లు ఇచ్చి సామాజిక వర్గాలను ఆదుకున్నారని ప్రతి ఊరులోను చర్చ జరగాలని బాబు సూచించారు. పక్కనే తుంగభద్ర ఉన్నా తాగటానికి నీళ్లు లేవు. గురురాఘవేంద్ర ఎత్తిపోతల పని చేస్తుందా? కాని యేరు ఇసుకతో మాఫియా నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నదిలో ఇసుకను దొంగిలించుకుపోతున్న బాలనాగిరెడ్డి ఏ రోజైనా ఒక్క రూపాయి ఖర్చు పెట్టాడా? రోడ్లు వేశాడా? ఒక్కరికి ఉద్యోగం ఇప్పించారా? బడుగు జీవుల రక్తం తాగే దుర్మార్గులు బాలనాగిరెడ్డి, సాయిప్రతాప్ రెడ్డి అని ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులు రామకృష్ణ, జేఎస్పీ నాయకులు రామాంజనేయులు, జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న, బీజేపీ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, మరోవైపు జన సైనికులు, బీజేపీ నాయకులు అంతా సంఘటితమై కూటమిని గెలిపించాలని, అప్పుడే మంత్రాలయం అభివృద్ధి సాధిస్తుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసే బాధ్యత నాది

జగన్‌రెడ్డికి నీటి విలువ తెలుసా? అంటూ సాగు, తాగు నీరు ఎక్కడుంటే అక్కడ ప్రజల సుఖసంతోషాలతో ఉంటారని బాబు వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతంలో నీళ్లు లేక 80వేల మంది వేరే ప్రాంతాలకు వలసపోతున్నారు. కౌతాలం నుంచి వలస పోకుండా వేరే ప్రాంతం నుంచి ఇక్కడకి వచ్చేలా చేయడమే నా ప్రాధాన్యత. రాయలసీమలో 102 ఇరిగేషన్ ప్రాజెక్టులను రద్దు చేశారు. రాజోలు బండ డైవర్షన్ స్కీంకి రూ.1,955 కోట్లు ఇస్తే, ఖర్చు పెట్టకుండా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. వేదావతి ఎత్తిపోతలకు జీవో నెం. 77 ద్వారా రూ.1,942 కోట్లు ఇస్తే పంపు హౌస్, కెనాల్ పనులను నిలిపివేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు 2015లో డీపీఆర్ సిద్ధం చేసి కొడుమూరులో ప్రారంభిస్తే నిలిపివేశారు. గురురాఘవేంద్ర ప్రాజెక్టును గాలికి వదిలిపెట్టారు. 12 లిఫ్ట్‌లను పట్టించుకోలేదు. పులికనుమను టీడీపీ ప్రారంభించింది. కుమ్మలూరు లిఫ్ట్, వల్లూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లు పూర్తి చేస్తే జగన్ నిలిపివేశారు. 90 శాతం డ్రిప్ ఇరిగేషన్‌తో పరికరాలు ఇస్తే జగన్ వాటన్నింటిని రద్దు చేశారు. ప్రజలకు న్యాయం చేయాలని మేం చూస్తే జగన్ రెడ్డి విధ్వంసంతో చీకటి రోజులుగా మార్చారు. సైకో పోతేనే మీ జీవితాల్లో వెలుగులు వస్తాయి. కూటమి అధికారంలోకి వేస్త పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తిచేసే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## తొలి సంతకం డిఎస్సీపైనే..

పెంచనని హామీ ఇచ్చి నాలుగేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన దుర్మార్గుడు జగన్ అని చంద్రబాబు దుయ్యబట్టారు. కూటమి అధికారంలోకి వస్తే -స్థానికంగా విద్యుదుత్పాదనకు అవకాశం కల్పిస్తానన్నారు. నాసిరకం మద్యంతో జగన్ కోట్లు దోచుకోవడమే కాకండా, ప్రజారోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీశాడని దుయ్యబట్టారు. పేదల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న జగన్‌ను తరిమికొట్టాలన్నారు. పెట్రోలు, ఇసుక, నిత్యావసరాల ధరలు పెంచి జగన్ -రాష్ట్రం నడ్డివిరిచాడని దుమ్మెత్తిపోశారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ -జగన్ ఏలుబడిలో ఇక్కడివాళ్లకు ఎవరికైనా ఉద్యోగాలు వచ్చాయా? అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే తొలి సంతకం డీఎస్సీపైనే పెడతానని, ఏటా జాబ్ క్యాలెండర్లు విడుదల చేస్తామని ప్రామిస్ చేవారు. నిరుద్యోగులకు భృతికింద నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో కూటమి దూసుకుపోతుంటే, పసలేని జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. రోడ్లు బాగు చేస్తామని, అంగన్‌వాడీ, హెూంగార్డులు, టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగాలు, పెన్షనర్లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్లను బాగు చేసే బాధ్యత నాది అంటూనే, యువత సైకిల్ ఎక్కి తెలుగుదేశం, జనసేన, బీజేపీ జెండాలు పట్టుకొని ఊరూరు వెళ్లి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని కోరారు.



## సూపర్ సిక్స్‌తో అభివృద్ధి ఫలాలు

సూపర్ సిక్స్‌లో మహాశక్తి కింద నాలుగు కార్యక్రమాలు అమలు చేస్తామంటూ, ఆడబిడ్డ నిధి కింద ఒక్కో బిడ్డకు రూ.1,500 ఇస్తామని, తల్లికి వందనం కింద పిల్లల చదువులు నిమిత్తం ఒక్కో పిల్లవాడికి రూ.15,000, ఎంత మంది ఉంటే అందరికి ఇస్తామన్నారు. దీపం పథకం కింద 3 సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తామంటూ, పేదరికం లేని సమాజం చూడాలనేదే నాధ్యేయం. సంపద సృష్టించి ఆదాయం పెంచి దానిని ప్రజలకు పంచుతానని ప్రకటించారు. సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, వ్యవసాయాన్ని ఆదుకుంటాం. రైతుకు రూ.20వేలు ఇచ్చే బాధ్యత మాదని చంద్రబాబు ప్రకటించారు. పింఛను లబ్ధిదారులకు నెలకు రూ.4వేలు పింఛను ఇవ్వనున్నట్టు ప్రకటిస్తూ.. జగన్ రెడ్డి రాజకీయ పిచ్చితో పింఛన్ల పేరిట గత నెలలో 33 మంది వృద్ధులను చంపేశారు. పేద వాళ్ల జీవితాలతో ఆడుకుంటున్న దుర్మార్గుడని దునుమాడారు.

## కౌతాలానికి పూర్తిస్థాయి అభివృద్ధి

ఉగాది రోజున అమరావతిలో మూడు ట్రాక్టర్లలో మంత్రాలయం నుంచి వచ్చారు. నా మనస్సు కరిగిపోయింది. మొదటి ప్రాధాన్యత కౌతాలానికి ఇచ్చి సమస్యలను పరిష్కారం చేస్తాను. గురురాఘవేంద్ర 9 ఎత్తిపోతలను బాగు చేస్తాం. రూ.1,400 కోట్లతో ప్రారంభించిన ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కౌతాలంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తాం. నీరు, విద్య, ఆరోగ్యం, ఉపాధితో పేదరికం నిర్మూలనే ధ్యేయంగా పని చేస్తాను. 175 అసెంబ్లీలో, 25 పార్లమెంట్ లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

చైతన్యరథం

## అహర్నిశలు శ్రమిస్తా...

# అభివృద్ధికి కేరాఫ్ చేస్తా!





- అంతా కలిసి మంగళగిరిలో వార్ వన్ సైడ్ చేయాలి
- ఆరునెలల్లో అమరావతిలో అంతర్గత రోడ్ల నిర్మాణం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్





మంగళగిరి (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో మంగళగిరి ప్రజలంతా వార్ వన్ సైడ్‌గా మార్చి తనకు ఘనవిజయం చేకూర్చాలని, అహర్నిశలు శ్రమించి నియోజకవర్గాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి కేరాఫ్ గా మారుస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజక వర్గం నీరుకొండ గ్రామ ప్రజలతో ఆదివారం యువనేత సమావేశమయ్యారు. గ్రామంలోని రాములవారి గుడి లో లోకేష్ పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందు కున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఐదేళ్లలో చెప్పిన పనులన్నీ చేసి శభాష్ అన్పించు కుంటా, ప్రజలందరి సహకారంతో గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని, తాను డబుల్ ఇంజన్ లా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. గత ఎన్నికల్లో మంగళగిరిలో ఓడిపోయినా ప్రజల మనసు గెలవాలని సొంత డబ్బు తో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. తాగునీటికి ఇబ్బంది వస్తే ట్యాంకర్లు పంపించాను, సేదదీరడానికి సిమెంటు బల్లలు, స్వయం ఉపాధికి తోపుడు బళ్లు ఇచ్చాను. మహిళల స్వయం ఉపాధికి స్త్రీశక్తి ద్వారా శిక్షణ ఇవ్వడమేగాక కుట్టుమిషన్లు ఇచ్చా. పేదల ఇంట్లో పెళ్లిళ్లు జరిగితే పెళ్లికానుక పంపిం చాను. 25ఏళ్లుగా మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతి నిధ్యం వహించిన రెండు కుటుంబాలు నేను చేసిన సంక్షేమంలో పదోవంతు చేయగలిగారా? పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆర్కే ఏనాడూ గ్రామాల్లోకి రాలేదు, ప్రజల సమస్యలను గాలికొదిలేశారు. యువ గళానికి ముందు నేను పాదయాత్ర చేసినపుడు నీరు కొండలో ఆరు గంటలపాటు వీధివీధి తిరిగాను. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో రాజధాని అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేస్తాం. ఏడాదిలో భూగర్భ డ్రైనేజి పూర్తిచేస్తాం. పైప్‌లైన్ ద్వారా కృష్ణాజలాలను రప్పించి ప్రతిగడపకు కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తాం. నియోజకవర్గంలో ఇళ్లులేని నిరుపేదలకు 20వేల ఇళ్ల నిర్మాణం చేపట్టి తాళాలు అందజేసే బాధ్యత నాది. గతంలో మాదిరి మంగళగిరికి ఐటి పరి శ్రమలు రప్పించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

### దళితులపై జగన్ సర్కారు ఊచకోత

జగన్ అధికారంలోకి వచ్చాక దళితులను ఊచకోత కోస్తున్నాడు. ఇదివరకెన్నడూ లేనివిధంగా దళితులపై దాడులు పెరిగాయి. దళితడ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును జగన్ పక్కన కూర్చోబెట్టుకుంటున్నాడు. పుంగనూరులో మద్యం అక్రమాలపై ప్రశ్నించిన ఓంప్రతాప్‌ను పాపాల పెద్దిరెడ్డి చంపించారు. తూర్పుగోదావరిలో ఇసుక అక్రమాలపై ప్రశ్నించిన వరప్రసాద్‌కు గుండుకొట్టించారు. దళితబిడ్డల కోసం గత టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీవిద్య, పీజీ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ తోసహా 27 పథకాలను జగన్ రద్దుచేశారు. జగన్‌కు రెండు బటన్లు ఉంటాయి. పదిరూపాయలు ఇచ్చి వంద రూపాయలు కొట్టేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటిపన్ను, చెత్తపన్ను, పెట్రోలు, డీజిల్ ధరలతో ప్రజల నెత్తిన మోయలేని భారాలు మోపాడు. అధికారంలోకి వచ్చాక దళితులకు జగన్ రద్దుచేసిన 27సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం. వృద్ధులకు 3వేల పెన్షన్ ను 4వేలు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



## యువనేత దృష్టికి నీరుకొండ గ్రామ సమస్యలు



నీరుకొండ గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలో హిందూ శ్మశాన వాటిక చెరువుకట్టపైన ఉండగా, క్రిస్టియన్ శ్మశానవాటికి ఊరి మధ్యలో ఉంది. ఈ రెండింటికీ వేరే ప్రాంతంలో స్థలాలు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలి. రాజధానికి భూము లిచ్చిన రైతులకు కౌలుచెల్లించాలి. విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ తీసేస్తు న్నారు. చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు అందించాలి. గ్రామ యువత ఆడుకోవడానికి ప్లేగ్రౌండ్ లేదు. రైతు కూలీలకు 3 నెలలకోసారి పెన్షన్ ఇస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. ప్రతి నెలా పెన్షన్ సొమ్ము ఇచ్చేలా చర్యలు తీసుకోవా లని కోరారు. యువనేత లోకేష్ స్పంది స్తూ... రాజధాని రైతులకు చెల్లించా ల్సిన కౌలు బకాయిలు వడ్డీతో సహా చెల్లిస్తాం. రైతుకూలీలకు ప్రతినెలా రూ.5వేల పెన్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. భూసేకరణ చేసి శ్మశాన వాటికలను పూర్తి సదుపాయాలతో మహా ప్రస్థానం మోడల్ లో అభివృద్ధి చేస్తాం. కుంటిసాకులతో పెన్షన్లు కట్‌చేసే విధానం లేకుండా అర్హులైనవారందరికీ పెన్షన్లు అందజేస్తాం. గ్రామంలో ప్లేగ్రౌండ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో అసెంబ్లీకి పంపిస్తే అయిదేళ్ల లో ప్రజలు శభాష్ అనేలా అభివృద్ధి చేసి చూపిస్తానని లోకేష్ పేర్కొన్నారు.



# మాటల గారడీతో వైసీపీ మేనిఫెస్టో

- పాతహామీలే.. కొత్తదనం లేదు
- 99 శాతం హామీలు అమలు చేశామని జగన్ అబద్ధాలు
- ఆర్థిక నిర్వహణపై అవగాహన లేని జగన్‌రెడ్డి
- టీడీపీ నేత యనమల విమర్శ

అమరావతి(చైతన్యరథం): సీఎం జగన్‌మోహన్ రెడ్డి తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టోలో మాటల గారడీ తప్ప కొత్తదనమేదీ లేదని, ప్రజలకు మొండిచేయి చూపించారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. 2019లో ప్రజలను మోసగించే విధం గా మేనిఫెస్టో రూపొందించి, అమలు చేయకుండా రాష్ట్రప్రజలకు జగన్‌రెడ్డి ద్రోహం చేశారన్నారు. ఆది వారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా యనమల విలేకరుతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో జగన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. జగన్ తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టోలో కొత్తవిషయాలేవీ లేవు. పాత హామీలనే అటూఇటూగా మార్చారు. 99 శాతం హామీలను అమలు చేశామని అబద్ధాలు చెప్పుకోవడమే గానీ, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి చేసిందేమీ లేదు. మేనిఫెస్టోలో కొత్తవేమీ చేర్చలేదు. కనీసం పాతవి అమలు చేస్తానని కూడా చెప్పలేదు. జగన్‌రెడ్డి మేనిఫెస్టోలో ఆర్థికాభివృద్ధి గురించి మాట్లాడకుండా రెవెన్యూ లోటు గురించి మాట్లాడుతున్నారు. 2014-15 లో కూడా రెవెన్యూ లోటు ఉంది.. అది కూడా 1.5 మాత్రమే. మనకు జనభా ఎక్కువ కావడం వల్ల, ఖర్చులు ఎక్కువ పెరిగి రెవెన్యూ లోటు పెరిగిందని ఆనాడు ఫైనాన్స్ కమిషనే చెప్పింది. టీడీపీ హయాంలో 2018-19 నాటికి రెవెన్యూ లోటు 'సున్నా' చేయాలనేది లక్ష్యంగా పెట్టుకుని 2014-19 మధ్యలో ఆదాయ లోటును తగ్గించుకుంటూ వచ్చాం. రెవెన్యూ లోటు తగ్గించడం వల్ల రాష్ట్ర ఆదాయం పెంచుకోగలిగాం. టీడీపీ హయాంలో తగ్గించిన ఆదాయ లోటు ఇప్పుడు జగన్ రెడ్డి హయాంలో విపరీతంగా పెరిగిపోయింది. రెవెన్యూ వ్యయం విపరీతంగా పెంచేసి కాంట్రాక్టర్లకు చెల్లింపులు, ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడంలో విఫలమయ్యారు. రెవెన్యూ వ్యయం ఎందుకు పెరిగిందనే ప్రశ్నకు వైసీపీ దగ్గర సమాధానం లేదు. రెవెన్యూ ఆదాయాన్ని పెంచుకోవడం వల్ల రాష్ట్ర సంపద పెరిగి రాష్ట్రంలో అప్పులు తగ్గుతాయి అనే వాస్తవం జగన్ రెడ్డికి తెలియదా? జగన్ రెడ్డి సలహాదారులు పేరుకే తప్ప ఆర్థికపరమైన అంశాల మీద వారికి ఎలాంటి అవగాహనా లేదు. అందుకే అధికారులందరూ నిమిత్తమాత్రులయ్యారు. కానీ, జగన్మోహన్ రెడ్డి మాత్రం టీడీపీ హయాంలో రెవెన్యూ లోటు విపరీతంగా ఉందని అసత్యాలు మాట్లాడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో దాదాపు 14 లక్షల కోట్లు అప్పులు తెచ్చారు. మరి ఈ అప్పులు ఎలా పెరిగాయని యనమల ప్రశ్నించారు.

### ఈ స్థాయిలో అప్పులు ఎలా పెరిగాయి?



2019లో వైసీపీ అధికారం చేపట్టిన సమయానికి రూ.2 లక్షల 57వేల కోట్ల బహిరంగ మార్కెట్ రుణాలు ఉన్నాయి. 2024లో అప్పులు చూస్తే 14 లక్షల కోట్ల వరకు ఉన్నాయి. ఈ స్థాయికి అప్పులు ఎలా పెరిగాయో సమాధానం చెప్పాల్సిన అవసరం జగన్ రెడ్డికి ఉంది. దీనివల్ల రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో జగన్ రెడ్డి చెప్పాలి. దోపిడీల్లో, అవినీతిలో పండిపోయారు కానీ, ఆర్థిక లోటు, ఇతర ఆర్థికపరమైన అంశాల్లో జగన్‌కు, ఆయన అనుచరులకు కనీసం ఎబిసిడిలు కూడా తెలియవు. రాష్ట్రంలో ఆదాయం, అభివృద్ధి కంటే అప్పులే ఎక్కువగా పెరుగుతున్నాయి. దీనివల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా పేదరికమే కనబడుతుంది. వ్యవస్థలను సర్వనాశనం చేశారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండానే చేశామని డప్పుకొట్టుకుంటున్నారు. ఎప్పటికప్పుడు బటన్ నొక్కుడే తప్ప దాని వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు. నోరు తెరిస్తే జగన్ రెడ్డి డీబీటీ గురించి మాట్లాడతారు. డీబీటీలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో ఉందని యనమల అన్నారు.

### పనికిమాలిన మేనిఫెస్టో

వైసీపీ తాజా మేనిఫెస్టో చూస్తే ప్రజలకు ఏ విధంగానూ ఉపయోగపడేలా లేదు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల ద్వారా కొన్ని హామీలు ప్రకటించింది. దాంతో పోల్చుకుంటే వైసీపీ మేనిఫెస్టో ఒక శాతం కూడా లేదు. సూపర్‌సిక్స్ పథకాలను రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్ర సమగ్రతకు, ప్రజల సంక్షేమానికి, రైతాంగం శ్రేయస్సును, యువతకు ఉద్యోగాలు ఇచ్చి ఆదాయాన్ని పెంచేలా ఆర్థిక పరమైన అంశాలతో రూపొందించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై అంతా అప్పుల కుప్పగా మారింది. ఇప్పుడు కొత్తగా ప్రజలకు భవిష్యత్తు లేని మేనిఫెస్టో విడుదల చేసి మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో ఆయనకు, ఆయన అనుచరులకు, వాళ్ల ఆదాయాల్ని కాపాడుకోవడానికే ఉపయోగపడుతుంది తప్ప ప్రజల ఆదాయాన్ని పెంచేలా, రాష్ట్ర అభివృద్ధిని కొనసాగించేలా మాత్రం లేదు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని ప్రజలకు యనమల పిలుపు ఇచ్చారు.

## చీప్‌గా.. చీప్ ట్రిక్స్‌తో..!

- జగన్ మేనిఫెస్టో కథ మొత్తానికి అలా ముగిసింది!
- వైసీపీ నేతలను కంగుతినిపించిన ముఖ్యమంత్రి
- సీఎం చీప్ ట్విస్ట్‌కు మీడియా, సాక్షి యాజమాన్యం షాక్

అమరావతి (చైతన్యరథం): ఏపిలో అధికార పార్టీగా ఉన్న వైసీపీ మేనిఫెస్టో ప్రకటన అంశం ఏనుగు ఏదో చేసిందన్న చందంగా మారింది.జగన్ ప్రజలను మోసం చేయబోయి తనను తాను మోసం చేసుకున్నాడు. ఇటు మీడియాను మోసం చేసి, అటు సాక్షి బృందాన్ని మోసం చేసి... మేనిఫెస్టో ప్రకటనను ఫార్సుగా ముగిం చేశాడు. మేనిఫెస్టో గురించి 24 గంటలూ మాట్లాడే సీఎం.. మేనిఫెస్టో ప్రకటిస్తున్నారంటే చాలా అటెన్షన్ వచ్చింది. తీరా జగన్ ప్రసంగం, చంద్రబాబుపై దూషణలు, మేనిఫెస్టో ప్రకటనలలో మోసపూరిత వ్యాఖలు చూసి సొంత వర్గం సైతం ఉసూరుమన్నారు. 10 ఏళ్ల పాలనంటూ... గడిచింది, వచ్చేదీ కలిపి పథకాల గురించి వివరించిన తీరు గగుర్పాటు కలిగించింది.

జగన్ చేయూత అనే పథకాన్ని ఏడాదికి రూ.18750 చొప్పున 4 ఏళ్లలో రూ.75 వేలు ఇచ్చినట్లు చెప్పారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. అయితే దీన్ని వచ్చే ఐదేళ్లు కలిపి రూ.1.50 లక్షలు ఇస్తానని స్పష్టంగా చెప్పారు. దీంతో అక్కడున్న మీడియా వాళ్లు,(టీవీ స్టూడియోల్లో ఉన్నవాళ్లు, వీటినే బ్రేకింగ్‌లుగా పెట్టారు. తీరా మేనిఫెస్టో సాఫ్ట్ కాపీ చేతిలో పడగానే మీడియా ఖంగుతింది. గడిచిన 4 ఏళ్లతో పాటు వచ్చే ప్రభుత్వంలో ఇచ్చేదీ కలిపి రూ.1.50లక్షలు ఇస్తానని జగన్ భావన అన్నది తెలుసుకున్నారు. ఈ రహస్యం, ఈ కుట్ర అర్థం చేసుకోని సాక్షి కూడా చేయూత డబుల్ అంటూ వార్తలు వేసింది. కాపు నేస్తం,వైఎస్ఆర్ ఈబీసీ నేస్తం విషయంలోనూ డబుల్ చేస్తున్నట్లు సీఎం ప్రకటించాడు.అయితే మేనిఫెస్టోలో మాత్రం తూచ్ అన్నాడు. దీంతో వైసీపీ పెద్దలు మీడియా ఆఫీసులకు ఫోన్లు చేసి బ్రేకింగ్ మార్పించారు. సాక్షిలో ఆ తరువాత తేరుకుని సీఎం ఆఫీస్ వాళ్లు చెప్పిన తరువాత పెంపు లేదు, కొనసాగింపేనని కనిపించీ కనిపించకుండా రాశారు.

తాను ఏకంగా రూ.1.50 లక్షలు ఇవ్వబోతున్నానని పెద్ద సంఖ్య చెప్పే కక్కుర్తిలో సీఎం చాలా చీప్ ట్రిక్ ప్లే చేశాడు. దీంతో అటు వైసీపీ వాళ్ల సొంత సెక్షన్ వాళ్లు కూడా ముక్కున వేలుసుకున్నారు. అసలే మేనిఫెస్టో అంతంత మాత్రమని నిర్వేదంలో ఉన్న వైసీపీ క్యాడర్‌కు, లీడర్‌కు... జగన్ మార్క్ మోసం మరింత ఆవేదనను, ఆగ్రహాన్ని తెప్పించింది. మరోవైపు మేనిఫెస్టోతో విరుచుకుపడదాం అనుకున్న వైసీపీ సోషల్ మీడియా ఈ పరిణామాలకు తేలుకుట్టిన దొంగలా సైలెంటైంది!!

## దొంగే... దొంగ దొంగ అని అరిచనట్లుగా..!

### ఎన్నికల ప్రచార సభల్లో జగన్‌రెడ్డి గావు కేకలు

అమరావతి, చైతన్యరథం: దొంగ తనంతట తానుగా తనను దొంగ అని ఒప్పుకోడు... పైగా ఆ నిందను ఎదుటివారిపై మోపి తాను తప్పించుకోవాలని చూస్తాడు. ఇప్పుడు జగన్‌రెడ్డి కూడా అదే చేస్తున్నాడు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అడ్డంగా దోచేసి... తన బొక్కసాన్ని... తన చుట్టూ ఉన్న పెద్ద రెడ్ల జేబులను నింపిన జగన్‌రెడ్డి తనను కాకుండా చంద్రబాబును గెలిపిస్తే ఆయనేదో తన చుట్టూ ఉన్న వారికి దోచి పెడతాడని ఒక అబద్ధపు ప్రచారాన్ని ప్రజల్లో తీసుకెళ్లాలని తెగ ప్రయత్నిస్తున్నాడు. మేనిఫెస్టో ప్రకటించిన తర్వాత ఆదివారం నాడు నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి, కందుకూరులో నిర్వహించిన సభల్లో మాట్లాడుతూ తనకు తిరిగి అధికారాన్ని ఇస్తే బటన్లు నొక్కుతూ డబ్బులన్నీ ప్రజలకే ఇస్తానని, అదే చంద్రబాబుకు ఓటేస్తే తన చుట్టూ ఉండేవారికి పంచి పెడతాడంటూ ప్రజల ముందు బొంకాడు. జగన్‌రెడ్డి ప్రజలకు పది రూపాలు ఇచ్చి వారి వద్ద నుండి వంద రూపాయలు లాగేసుకుంటాడని ఇప్పటికే అందరూ అర్థం చేసుకున్నారు. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై పది లక్షల రూపాయల భారాన్ని మోపాడు. అమ్మఒడి ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి 15వేలు ఇచ్చి నాన్న బుడ్డి ద్వారా లక్ష రూపాయల పైగా పేదల నుండి పిండుకున్న దోపిడిదారు జగన్‌రెడ్డి. అది కూడా నాసిరకం మద్యం తాగించి 30 వేల మంది ఆడపడచుల తాళిబొట్లు తెగిపోవడానికి కారణమైన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. ఇసుక రేట్లను అమాంతంగా పెంచేసి నిర్మాణ రంగంపై ఆదారపడ్డ వారి కడుపు కొట్టి, మధ్యతరగతి ప్రజల జేబులకు చిల్లు పెట్టి దాదాపు 60 వేల కోట్ల రూపాయలను జగన్‌రెడ్డి అండ్ కో దోచుకున్నారు. ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తామనే పేరుతో పనికిరాని భూములకు కోట్ల రూపాయలు పెట్టి ప్రభుత్వం చేత కొనుగోలు చేయించి దాదాపు 10 వేల కోట్ల రూపాయలకు పైగా కుంభకోణానికి పాల్పడిన జగన్‌రెడ్డి, అతని బృందం... తామేదో పేదల కోసమే పుట్టినట్లు పోజు పెడుతున్నారు. రాష్ట్రం మొత్తాన్ని ఐదుగురు రెడ్లు అయిన ఎస్‌వి సుబ్బారెడ్డి, మిధున్‌రెడ్డి, అయోధ్యరామిరెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి చేతుల్లో పెట్టి.. వారు ఇష్టానుసారంగా దోపిడీ చేస్తూ తాడేపల్లి ప్యాలెస్‌కు వాటాలు పంపిస్తే... ల్యాండ్, శాండ్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యంలలో దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలను కొట్టేసిన ఈ ఘనులే రాష్ట్రంలో పద్ద పెద్ద గజదొంగలు. ఒక్కసారి ఛాన్స్ ఇచ్చిన ప్రజలు వీరి దోపిడీని గమనించి బుద్ది చెప్పేందుకు రెడీ అవ్వడంతో...ఇప్పుడు జగన్‌రెడ్డి అనే ఈ గజదొంగ ....ఎదుటి వారిని దొంగ దొంగా అని నిందించడం మొదలు పెట్టాడు. ఆ రకంగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడు. కానీ ప్రజలు పదే పదే మోసపోవడానికి సిద్దంగా లేరు. జగన్‌రెడ్డి తాను చెప్పిన లెక్కల ప్రకారం తన పరిపాలనలో ప్రజలపై అదనంగా లక్షన్నర కోట్ల రూపాయల పన్నుల భారం మోపాడు. ఇది కాకుండా ఏడున్నర లక్షల కోట్ల రూపాయలు అదనంగా అప్పు చేశాడు. వెరసి తొమ్మిది లక్షల కోట్ల రూపాయల్లో ప్రజలకు పంచింది రెండున్నర లక్షల కోట్ల రూపాయలు మాత్రమే. మరి మిగిలిన సోమ్ము ఎటు పోయింది...ఎవరి జేబులోకి పోయిందో జగన్‌రెడ్డి చెప్పగలడా...చెప్పలేడు ఎందకంటే దొంగ తనను తానుగా దొంగ అని ఒప్పుకోడు కదా...కానీ ప్రజలకు అర్థమైపోయింది. జగన్ను సాగనంపేందుకు సిద్దమైపోయారు.

### వంద పథకాలను రద్దు చేసింది ఎవరు?

ఈ ఐదేళ్లలో బటన్ నొక్కడం తప్ప ఇంకే అభివృద్ధి కానీ, సరైన దిశలో సంక్షేమం కానీ చేయని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎన్నికల సభల్లో బరితెగించి అబద్ధాలు చెప్తున్నాడు. చంద్రబాబు అమలు చేసిన ఒక్క పథకమైనా ఉందా అంటూ ప్రశ్నిస్తున్నాడు. బీసీ,ఎస్‌సి,ఎస్‌టీ, మైనార్టీల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రభుత్వం వంద పథకాలను అమలు చేసింది. ఈ పథకాలు పేదలకు తక్షణ ఉపశమనం కల్పించడమే కాక వారు సాధికారులు కావడానికి కూడా తోడ్పడ్డాయి. దళితలకు ఇన్నోవా కార్ల పథకం వారికి తక్షణ ఉపాధి కల్పించడమే కాక వారిని సొంత కాళ్లపైన నిలబెట్టేలా కూడా చేసింది. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, స్టడీ సెంటర్లు, అంబేద్కర్ విదేశీ విద్యా పథకాలు పేదలు కిందిస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు విద్యను అభ్యసించేందుకు తోడ్పడ్డాయి. క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫా, పెళ్లికానుక లాంటి పథకాలను చంద్రబాబు ప్రవేశపెట్టారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. బీసీలకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు, ఆదరణ పథకాన్ని అమలు చేశాడు. ఇలా బలహీన వర్గాల సంక్షేమం కోసం వందకు పైగా పథకాలను చంద్రబాబు అమలు చేయగా...అధికారంలోకి రాగానే జగన్‌రెడ్డి వాటన్నింటినీ రద్దు చేశాడు. పైగా చంద్రబాబు అమలు చేసిన ఒక్క పథకం కూడా లేదంటూ అబద్ధాలు చెబుతున్నాడు. చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలోని మొత్తం బడ్జెట్ నిధుల్లో సంక్షేమంపై 45 శాతం ఖర్చు చేయగా జగన్‌రెడ్డి తన ఐదేళ్ల మొత్తం బడ్జెట్‌లో 25 శాతం మాత్రమే ఖర్చు చేశాడు. కానీ తానేదో సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ అన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నాడు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏంటో ప్రజలకు తెలుసు. ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎంత నష్టపోయారో వారికి బాగా అర్థమయింది. మరో రెండు వారాల్లో ప్రజలు తన తెలివైన నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు.

చైతన్యరథం

# గులకరాయి దెబ్బతో తల్లి విదేశాలకు వెళ్ళిపోయారు!

- ఈసారి ఎవరి శవం లేస్తుందోనని జనం వణికిపోతున్నారు
- రచ్చబండ సభలో యువనేత నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు



మంగళగిరి(చైతన్యరథం): 2019లో కోడికత్తి ఘటన తర్వాత బాబాయి ఎగిరిపోయారు, 2024లో గులకరాయి డ్రామాతో ఈసారి ఎవరికి మూడుతుందోనని భయపడి తల్లి విదేశాలకు వెళ్ళిపోయారు. ఇప్పుడు ఎవరి శవం లేస్తుందోనని జగన్ గురించి తెలిసిన రాష్ట్రప్రజలు భయంతో వణికిపోతున్నారని యువనేత నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం గొడవర్రులో రచ్చబండ సభలో ఆదివారం లోకేష్ మాట్లాడుతూ... జె-గ్యాంగ్ చెప్పినట్టు చేసినందుకు ఏ పాపం తెలియని దళితబిడ్డ కోడికత్తి శీనును ఐదేళ్ల పాటు జైలులో పెట్టారన్నారు. తాజాగా జగన్‌కు స్పెషల్ గులకరాయి తగిలింది. ఆ రాయి అలాంటి, ఇలాంటి రాయికాదు. జగన్ తోపాటు వెల్లంపల్లి రెండు కళ్లకు తగిలింది. రాయి తగిలిందని చెప్పినపుడు జగన్ నుదిటి పై వేసిన బ్యాండేజ్ సైజు రోజురోజుకు పెరిగి శనివారం అకస్మాత్తుగా మాయమైపోయింది. రాజమౌళి జగన్‌తో సినిమా తీస్తే ఆస్కార్ అవార్డు రావడం ఖాయం. సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయలేనివాడు తమకు ఏం న్యాయం చేయగలడో అందరూ ఆలోచించాలి. ఇదంతా గమనించబట్టే ఇప్పుడు రాష్ట్ర ప్రజలంతా జరుగు, జరుగు జగన్ అంటున్నారు. జగన్ పని అయిపోయింది. జగన్‌కు శవరాజకీయాలు అంటే బాగా ఇష్టం. 2014లో తండ్రి శవంతో, 2019లో బాబాయి శవంతో రాజకీయం చేశారు. ఈ నెలలో సకాలంలో వృద్ధులకు పింఛన్ ఇవ్వకుండా 32 మందిని పొట్టనబెట్టుకుని రాజకీయం చేయాలని చూశారు. జగన్ డ్రామాలన్నీ రాష్ట్రప్రజలందరికీ అర్థమయ్యాయి. ఇక ఆయనను నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. వృద్ధులకు ప్రస్తుతం రూ.3 వేలు ఉన్న పింఛన్‌ను ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.4వేలకు పెంచుతాం. వాలంటీర్ వ్యవస్థ ద్వారానే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ అందించే బాధ్యత తమదని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు.

### బతికున్నా చచ్చిపోయానంటూ

## కార్డు తీసేశారు

***యువనేత నారా లోకేష్ ఎదుట ఓ తల్లి ఆవేదన***

మంగళగిరి(చైతన్యరథం): నేను 30సంవత్సరాలుగా గొడవర్రు గ్రామంలో ఉంటున్నాను, బతికి ఉన్న నేను చచ్చిపోయానని రేషన్ కార్డు తీసేశారు, రేషన్ కార్డు లేకపోతే పింఛన్ రాదని చెబుతున్నారు, ఇదెక్కడి న్యాయం అయ్యా.. అంటూ యువనేత లోకేష్ ఎదుట ఓ వృద్ధురాలు కన్నీరు మున్నీరైంది. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం గొడవర్రులో ఆదివారం జరిగిన రచ్చబండ సభకు లోకేష్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా లక్ష్మీ సామ్రాజ్యం అనే వృద్ధురాలు తనకు జరిగిన అన్యాయాన్ని లోకేష్‌కు విన్నవిస్తూ మీరు వచ్చాకైనా నాకు రేషన్ కార్డు, పెన్షన్ ఇప్పించాలని కోరింది. వృద్ధురాలి ఆవేదనతో చలించిన లోకేష్ స్పందిస్తూ... కుంటిసాకులు, కొర్రీలతో రాష్ట్రవ్యాప్తంగా 6లక్షల పెన్షన్లు తొలగించిన దుర్మార్గుడు జగన్మోహన్‌రెడ్డి.. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీసామ్రాజ్యం లాంటి పండుటాకులకు ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ అందించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.







# 30 నుంచి 'యువగళం' సారథి సుడిగాలి పర్యటన

- రాష్ట్రవ్యాప్తంగా యువతతో లోకేష్ ముఖాముఖి సభలు

అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రజలను చైతన్యంచేస్తూ యువగళం పేరుతో గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 3132కి.మీ.ల మేర పాదయాత్ర చేసిన యువనేత నారా లోకేష్... ఈనెల 30వ తేదీ నుంచి ఎన్నికల కదనరంగంలోకి అడుగు పెట్టబోతున్నారు. జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం యువతను సంసిద్ధం చేయడమే లక్ష్యంగా లోకేష్ రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో వారం రోజులపాటు సుడిగాలి పర్యటన చేయనున్నారు. 30వ తేదీన ఒంగోలులో ప్రారంభం కానున్న యువనేత లోకేష్ పర్యటన... మే 6వ తేదీన ఏలూరు వరకు కొనసాగనుంది. ఈనెల 30వ తేదీన ఒంగోలు, మే 1న నెల్లూరు, 2న రాజంపేట, 3న కర్నూలు, 4న నంద్యాల, 5న చిత్తూరు, 6న ఏలూరులో యువగళం సభలు కొనసాగుతాయి. ప్రతిరోజూ సాయంత్రం 4గంటల నుంచి 6గంటలవరకు యువతతో సాగే ముఖాముఖి సమావేశాల్లో యువతీ, యువకుల సందేహాలను లోకేష్ నివృత్తి చేస్తారు. యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత లోకేష్ యువతతో నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. అదే తరహాలో కొనసాగే యువగళం సభలకు భారీఎత్తున యువతీయువకులు హాజరయ్యే అవకాశం ఉండటంతో కూటమి ఆధ్వర్యంలో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రతిరోజూ ఓ పార్లమెంటు కేంద్రంలో యువతతో నిర్వహించే ఈ ముఖాముఖి సమావేశాల్లో రాబోయే ఎన్నికల్లో వారు నెరవేర్చాల్సిన బాధ్యతపై దిశానిర్దేశం చేయనున్నారు. అయిదేళ్ల జగన్ విధ్వంసక పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిపోగా, యువత బంగారు భవిష్యత్తును నాశనం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేస్తానని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న జగన్... ఎటువంటి క్యాలెండర్ ఇవ్వకుండానే ఐదేళ్లు కాలయాపన చేశారు. జగన్మోసం కారణంగా రాష్ట్రంలో చదువుకున్న లక్షలాది యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి కల్పించారు. ఐదేళ్లలో రాష్ట్రానికి కొత్తగా ఎటువంటి పరిశ్రమలు రాకపోగా, జె-ట్యాక్స్ కోసం ఉన్న పరిశ్రమలను సైతం పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాల్సిన భారత్ బయోటెక్, అమర్ రాజా, ఫ్యాక్స్‌కాన్, జాకీ, అదానీ డాటా సెంటర్ వంటివి పక్కరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో స్థానిక యువత లక్షలాది ఉద్యోగావకాశాలు కోల్పోయారు. మూడుముక్కలాటతో రాజధాని అమరావతిని నాశనం చేయడంతో లక్షమంది ఉపాధి అవకాశాలు కోల్పోయారు. ఉద్యోగాల కల్పన విషయంలో జగన్ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు తాము ఏ విధంగా భరోసా కల్పిస్తామో లోకేష్ వివరిస్తారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాలద్వారా ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన, ఉద్యోగం వచ్చేవరకు యువగళం పేరుతో ప్రతినెలా 3వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి హామీలపై యువతకు అవగాహన కల్పిస్తారు.

### నేడు మంగళగిరిలో

## నారా బ్రాహ్మణి పర్యటన

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి సోమవారం మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు తాడేపల్లి, నులకపేటలో చైతన్య తపోవన్ శ్రేయో మండపంలో తాడేపల్లి మండల స్త్రీశక్తి, మహిళామిత్ర, డ్వాక్రా మహిళలతో సమావేశం అవుతారు. రాత్రి 7.20 నుంచి 7.35 వరకు మంగళగిరి కాళీమాత గుడివద్ద కూరగాయల మార్కెట్ వ్యాపారులతో మాటామంతీ కార్యక్రమంలో పాల్గొంటారు.

# చెప్పినవన్నీ చేసి శభాష్ అన్పించుకుంటా!

మంగళగిరి(చైతన్యరథం): 2019లో ఓడిపోయినా మంగళగిరి నా సొంతమని భావించా, ప్రజలకు సేవచేసి వారి మనసులు గెలవాలని నిర్ణయించుకున్నా. గత నాలుగేళ్ల 11 నెలల్లో సొంతడబ్బు ఖర్చుచేసి 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేశానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం గొడవర్రు, తాడేపల్లి, పెనుమాక రచ్చబండ సభల్లో ఆదివారం యువనేత పాల్గొన్నారు. తొలుత గొడవర్రులోని మేరీమాత ఆలయం, చర్చిని సందర్శించారు. అనంతరం సమీపంలోని వీర్లపాలెం రామాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తెస్తూ వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజి, రోడ్లు, పొలాలకు డొంక రోడ్ల సమస్యలను పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. గొడవర్రు రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్కే కన్పించకుండా పోతే, తాను ప్రజలమధ్య ఉంటూ సేవచేశానన్నారు. పాతికేళ్లుగా మంగళగిరికి ప్రాతినిధ్యం వహించిన వారు నేను చేసిన సంక్షేమంలో పదోవంతైనా చేశారా? గుండెపై చేయివేసుకొని ఆలోచించండి. ప్రతిపక్షంలో ఉంటనే ఇంత చేసిన వాడ్ని... అధికారమిస్తే ఎంత చేయగలనో మంగళగిరి ప్రజలు ఆలోచించాలి. పనిచేయాలనే కసి, పట్టుదల నాలో ఉన్నాయి. పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం, ఇప్పటికంటే రెట్టింపు కష్టపడి మంగళగిరిని అభివృద్ధి చేసే బాధ్యత నాది. శాసనసభ్యునిగా ఎన్నికయ్యాక మీ అందరితో శభాష్ అన్పించుకునేలా చెప్పిన పనులన్నీ చేస్తా. కోవిడ్ తర్వాత ఈ ప్రాంతంలో పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నా. నిమ్మకూరును ఆదర్శంగా తీసుకొని భూగర్భ డ్రైనేజి ఏర్పాటుచేస్తా. కృష్ణానది నీటిని శుద్ధిచేసి సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందిస్తా. తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడతా. బీసీ సోదరులకు కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని లోకేష్ చెప్పారు. మీ ఇంటిబిడ్డలా భావించి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



- పేదరికం లేని మంగళగిరిని చూడాలన్నది నా లక్ష్యం
- ఇళ్లు లేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి తాళాలిస్తా
- నియోజకవర్గ రచ్చబండ సభల్లో నారాలోకేష్

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్!

బటన్ నొక్కుడు పేరుతో 10 రూపాయలు ఇచ్చి వంద కొట్టేయడంలో జగన్ మాస్టర్స్ డిగ్రీ చేశారు. అందుకే ఆయన కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్. కరెంటు ఛార్జీలు 9సార్లు, ఆర్టీసీ ఛార్జీలు 3సార్లు పెంచి ప్రజల నడ్డివిరిచాడు. ఇంటిపన్ను, చెత్తపన్ను, నిత్యావసర వస్తువుల ధరలు... ఇలా అన్ని విధాలుగా ప్రజలపై భారం మోపాడు. జగన్ పాలనలో దెబ్బతిన్న పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకునేందుకు చంద్రబాబు సూపర్-6 పథకాలను ప్రకటించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధిరంగాల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. లక్షలు ఖర్చుచేసి ఉన్నత చదువులు చదివిన మన బిడ్డలు ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సి రావడం విచారకరం. మంగళగిరి నియోజకవర్గానికి పరిశ్రమలు రప్పించి స్థానికంగానే వారికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది. 20లక్షల ఉద్యోగాల కల్పనతో రాష్ట్ర ఆదాయం రెండున్నర రెట్లు పెరుగుతుంది. ఆ డబ్బుతో ఇప్పటికంటే మెరుగైన సంక్షేమం అందించం, రోడ్లు, పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. రాష్ట్రంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉన్నాయి. అందుకే ముఖ్యమంత్రి 10కి.మీ.ల ప్రయాణానికి కూడా హెలికాప్టర్ ఉపయోగిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక మూలధన వ్యయాన్ని పెంచి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని లోకేష్ చెప్పారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తాం

తాడేపల్లిపురం సెంటర్‌లో నిర్వహించిన రచ్చబండ సభలో స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి. మంగళగిరికి ఐటీ కంపెనీలు రప్పించి ఉద్యోగావకాశాలు కల్పించాలి. పాలిటెక్నిక్ చదువుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలి. దీర్ఘకాలంగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలివ్వాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... అగ్రిగోల్డ్ సంస్థ రికార్డులను సరిగా నిర్వహించలేదు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఆ సంస్థ బాధితులు ఉన్నారు. ప్రస్తుతం ఆయా అంశాలు కోర్టు పరిధిలో ఉన్నాయి. బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేక కమిటీ వేసి, డిపాజిట్ దారులకు న్యాయం చేస్తాం. మంగళగిరికి ఐటీ కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగాలిస్తాం. గతంలో మాదిరిగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా యువతకు శిక్షణ ఇస్తాం. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలుచేస్తాం. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## యువనేత దృష్టికి గొడవర్రు గ్రామ సమస్యలు

గొడవర్రు గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. పార్టీ, కుల, మతాల పేరుతో వివక్ష చూపిస్తూ వాస్తవ లబ్ధిదారులకు జగన్ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాకఇళ్లు లేనివారందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేయాలి. పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తున్న అరకొర వేతనాన్ని నాలుగునెలల కోసారి ఇస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. కుంటిసాకులతో పెన్షన్, రేషన్ కార్డులు కట్ చేస్తున్నారు. గ్రామంలో పశువుల ఆసుపత్రి ఏర్పాటుచేయాలి. శ్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించాలి. నాడు-నేడు పేరుతో స్కూళ్లకు రంగులు వేశారు కానీ టీచర్లను నియమించలేదని చెప్పారు. నారా లోకేష్ స్పందిస్తూ... నియోజకవర్గంలో ఇళ్లు లేనివారికి 20వేల ఇళ్లు నిర్మించి తాళాలు అందిస్తా. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు అందజేస్తాం. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా జీతం, సంక్షేమ పథకాలు అందిస్తాం. గోపాలమిత్రల ద్వారా పశువైద్య సేవలు అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.





## ఆర్కే వస్తే అమరావతి రైతులు నిలదీయాలి!

- ఒక్క ఎస్ఆర్ఎం వర్సిటీతోనే 2వేల ఉద్యోగాలు
- పెనుమాక రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్

మంగళగిరి(చైతన్యరథం):మరావతిలో ఏర్పాటు చేసిన ఒక్క ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ద్వారా 2వేల ఉద్యోగాలు వచ్చాయి, అమరావతి పనులు కొనసాగించి ఉంటే లక్ష మందికి ఉపాధి లభించేదని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లి రూరల్ పెనుమాక కొత్తూరు సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత పాల్గొన్నారు. అంతకుముందు స్థానిక నేతలు అల్లు శివారెడ్డి, మేకా సుబ్బారెడ్డి గృహాలకు వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ హయాంలో అమరావతి ప్రాంతంలో 6,7 కంపెనీలు తీసుకువచ్చాం. ఎస్ఆర్ఎం, విట్, అమృతమయి వంటి సంస్థలు వచ్చాయి. 2019 ఎన్నికల సమయంలో అమరావతి రాజధాని ఇక్కడే ఉంటుందని నమ్మించిన ఆళ్ల రామకృష్ణారెడ్డి తర్వాత వెన్నుపోటు, నమ్మకద్రోహానికి పాల్పడ్డారు. మూడు రాజధానులకు మొదట ఓటేసిన వ్యక్తి ఆర్కే. ఓట్లు అడగడానికి చెల్లెమ్మతో వస్తే రాజధాని విషయంలో ఎందుకు మోసం చేశారని నిలదీయాలి. నాలుగేళ్ల 11 నెలల కాలంలో అమరావతిలో ఒక్క ఇటుక వేయలేదు, కనీసం రోడ్డుపై గుంతలు పూడ్చలేదు. మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మంగళగిరిని నా సొంతం చేసుకుని అహర్నిశలు కష్ట పడుతున్నా.

భారీ మెజార్టీతో గెలిపించాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పట్టాలు ఇస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు, కుళాయి ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తాం. పెనుమాకలో స్మశానానికి స్థలం కేటాయిస్తాం. కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.







# తోపుదుర్తిలో అర్ధరాత్రి దౌర్జన్య కాండ

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజశేఖర్‌రెడ్డి దౌర్జన్యం
- గ్రామంలో ఎస్సీలు, బోయలపై దాడులు
- టీడీపీలో చేరారన్న అక్కసుతో దాడి.. తిరగబడ్డ గ్రామస్థులు
- ఫోన్ లో ఎస్పీకి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత
- రాజశేఖర్ రెడ్డిని జిల్లా బహిష్కరణ చేయాలని డిమాండ్

రాప్తాడు (చైతన్యరథం): [illegible]


రాజశేఖర్‌రెడ్డిని జిల్లా బహిష్కరణ చేయాలి.. మాజీ మంత్రి పరిటాల సునీత

[illegible]

## ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో అమిలినేని

- సురేంద్ర బాబుకి మద్దతుగా టీడీపీలో చేరిన ఎంపీటీసీ కవితమ్మ

కళ్యాణదుర్గం (చైతన్యరథం): [illegible]



[illegible]

## మైదుకూరులో పుట్టా ఎన్నికల ప్రచారం



మైదుకూరు (చైతన్యరథం): [illegible]

## వైసీపీని వీడి టీడీపీలో చేరికలు



మడకశిర (చైతన్యరథం): [illegible]

## చింతలపూడిలో సైకిల్ దూకుడు

- కంభం విజయరాజుపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు



చింతలపూడి (చైతన్యరథం): [illegible]

## అభివృద్ధి కావాలంటే పరిటాల సునీత మళ్లీ గెలవాలి

- ఈ ఐదేళ్ల పాలన.. గత ఐదేళ్ల పాలన ఎలా ఉందో చూసుకోండి
- ప్రచారంలో వినూత్నంగా ముందుకు వెళుతున్న పరిటాల కుటుంబ సభ్యులు
- అన్నిచోట్ల మంచి స్పందన.. గ్రామాల్లో సందడిగా ప్రచారం



రాప్తాడు (చైతన్యరథం): [illegible]

## చంద్రబాబుతోనే యువతకు ఉద్యోగ అవకాశాలు : సామకోటి



పుట్టపర్తి (చైతన్యరథం): [illegible]

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం !

- వచ్చే నెలలో కూడా పెన్షన్ ఇంటి వద్దే ఇవ్వాలి
- ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): [illegible]



# నంద్యాలలో వైసీపీకి భారీ షాక్

- టీడీపీలో చేరిన 12వ వార్డు వైసీపీ నాయకులు
- శిల్పా కుటుంబ పాలన నచ్చక టీడీపీలో చేరిక
- సూపర్ సిక్స్ ముందు జగన్ మ్యానిఫెస్టో వెలవెల
- నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్



నంద్యాల (చైతన్యరథం): [illegible]

**శిల్పా కుటుంబాన్ని ఇంటికి పంపించాలి**

[illegible]

## బాబుతోనే బాగు... బాబును మళ్లీ గెలిపించుకుందాం

- అభివృద్ధికై పాటుపడదామని వర్ల కుమార్ రాజా పిలుపు

పామర్రు (చైతన్యరథం): [illegible]



[illegible]

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

- శ్రేణులకు పిలుపునిచ్చిన గుంటూరు టీడీపీ నేతలు

గుంటూరు (చైతన్యరథం): [illegible]



[illegible]

## దళిత ద్రోహి జగన్

- కొలికపూడి శ్రీనివాసరావు

తిరువూరు (చైతన్యరథం): [illegible]



[illegible]

## టీడీపీలో చేరిన పలువురు వాలంటీర్లు

- కండువా కప్పి ఆహ్వానించిన గళ్లా మాధవి

గుంటూరు (చైతన్యరథం): [illegible]



**సైకిల్ తోనే ఫ్యాన్ రెక్కలు విరగటం ఖాయం : గళ్లా మాధవి**

[illegible]